సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

ఏప్రిల్ 10, 2019

## యూ.పి. పోస్టల్ ప్రైమరీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, లక్నో పై - జరిమానా విధింపు.

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం , 1949 సెక్షన్ 47ఏ (1) (సి) తో పాటు సెక్షన్ 46 (4) (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, రిజర్వు బ్యాంక్ తమకు సంక్రమించిన అధికారాలతో యూ.పి. పోస్టల్ ప్రైమరీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, లక్నో పై, ఆర్బీఐ ముందస్తు అనుమతి పొందకుండా బ్యాంక్ బ్రాంచిని తరలించి (షిఫ్టింగ్) ఆర్బీఐ సూచనలు / మార్గదర్శకాలను ఉల్లంఘించినందులకు, ₹ 1,00,000/- (లక్ష రూపాయలు) నగదు జరిమానా విధించింది.

2. రిజర్వు బ్యాంక్ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు బ్యాంక్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినది. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన నిజానిజాలు మరియు బ్యాంక్ ఇచ్చిన సమాధానం పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, భారతీయ రిజర్వు బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

**అజిత్ ప్రసాద్**
అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన : 2017-2018/2420**